teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 83 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 15 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఔటర్ తెచ్చింది మేము, ఐటీ తెచ్చింది మేము

### ఎయిర్ పోర్ట్ కట్టింది మేము.. మీరేం చేశారు

### బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్



హైదరాబాద్, జులై 14 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కాంగ్రెస్ హైదరాబాద్‌కు ఏం చేసింది అంటున్నారు. ఔటర్ తెచ్చింది మేము, ఐటీ తెచ్చింది మేము, ఎయిర్ పోర్ట్ కట్టింది మేము అని రేవంత్ రెడ్డి తెలిపారు. మీరేం చేశారు గంజాయి, డ్రగ్స్ తెచ్చారని బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాము ఏదో ఒకటి చేసుకుంటూ పోతుంటే కాళ్ళల్ల కట్టె పెట్టే పనిలో వాళ్ళు ఉన్నారని మండిపడ్డారు. వీళ్ళ పని ఐపోయింది అన్నోడు ఎక్కడ

మిగతా 2 లో

# అర్హులకే సంక్షేమ పథకాలు అందించాలి

## తద్వారా దుబారాకు చెక్

### గత సర్కారు హయాంలో అనర్హులను ఏరివేతకు నిర్ణయం

### దళిత బంధులాంటి స్కీమ్స్‌పైనా ఫీల్డ్ ఎంక్వైరీలు

### అనర్హులకు రికవరీకి నోటీసులిస్తున్న ఆఫీసర్లు



తెలంగాణ రాష్ట్రంలో అర్హులకే సంక్షేమ పథకాలు అందించాలని, తద్వారా దుబారాకు చెక్ పెట్టాలని రాష్ట్ర సర్కారు నిర్ణయించింది. గత సర్కారు హయాంలో అడ్డదారిలో స్కీమ్స్ పొందిన అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఆయా స్కీమ్స్‌లో లబ్ధిదారుల లిస్టులతో ఇప్పటికే ఫీల్డ్‌సర్వేలు చేయిస్తున్న ప్రభుత్వం అనర్హులను గుర్తించి, వారి పేర్లను లిస్టుల్లోంచి తొలగిస్తున్నది. అవసరం అనుకున్నచోట ఇప్పటిదాకా స్వాహా చేసిన సొమ్మును ఆయా శాఖల అధికారుల ద్వారా రికవరీ చేయిస్తున్నది.

హైదరాబాద్, జులై 14 (తీన్మార్ న్యూస్): ఆసరా పింఛన్లు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితబంధు లాంటి అన్ని పథకాలకు సంబంధించి ఫీల్డ్‌ఎంక్వైరీ జరుగుతున్నది. ఆయా స్కీమ్స్ ద్వారా ఎంతమంది అనర్హులు లబ్ధిపొందారు? ఎంతమేరకు ప్రజాధనం దుర్వినియోగం అయింది, వివరాలను ఆఫీసర్లు జిల్లాలవారీగా సేకరిస్తున్నారు. ఇప్పటివరకు సర్కారుకు అందిన సమాచారం ప్రకారం ఒక్క రైతుబంధులోనే రూ.25,672 కోట్లు దుర్వినియోగం కాగా ఆసరాలో గడిచిన మూడేండ్లలో (2018–21 వరకు)

మిగతా 2 లో



## దేశవ్యాప్తంగా గత 4ఏండ్లలో 8 కోట్ల ఉద్యోగాలు

### ఆర్బీఐ రిపోర్టుతో ప్రతిపక్షాల నోళ్లు మూతపడ్డయ్: మోదీ

### స్థిరమైన ప్రభుత్వాన్నే ప్రజలు కోరుకున్నారు

### దుష్ప్రచారాలు చేస్తున్నోళ్లు అభివృద్ధికి శత్రువులంటూ ఫైర్

దేశవ్యాప్తంగా గత మూడు నాలుగు ఏండ్లలోనే కొత్తగా 8 కోట్ల ఉద్యోగాలు క్రియేట్ అయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇటీవల రిలీజ్ చేసిన రిపోర్టులో ఈ విషయం వెల్లడైందన్నారు. నిరుద్యోగం పేరిట తప్పుడు ప్రచారం చేస్తున్నవాళ్ల నోళ్లు ఈ రిపోర్ట్ తో మూతపడ్డాయన్నారు.

న్యూ ఢిల్లీ, జులై 14 (తీన్మార్ న్యూస్): ముంబైలోని గోరెగావ్ సబర్బ్ లో రైల్వే, రోడ్లు, పోర్టు సెక్టార్లలో చేపట్టిన రూ.29 వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని శనివారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎంప్లాయ్ మెంట్‌పై

మిగతా 2 లో



## డీఎస్సీపై డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన

### మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

### నిరుద్యోగులకు వెంటవెంటనే ఉద్యోగాలు ఇవ్వాలన్నది మా ఆలోచన

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డీఎస్సీపై కీలక ప్రకటన చేశారు. గాంధీభవన్ లో ఆయన మాట్లాడుతూ డీఎస్సీని పకడ్బందీగా నిర్వహిస్తామని మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడుదల చేస్తాం ఇంకా 6 వేల టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు గుర్తించామన్నారు. నిరుద్యోగులకు వెంటవెంటనే ఉద్యోగాలు ఇవ్వాలనేది తమ ఆలోచన అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందరూ మంచిగా ప్రిపేర్ అయి ఉద్యోగాలు సాధించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరుతున్నామన్నారు.

హైదరాబాద్, జులై 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగ యువతీ యువకులకు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం తెచ్చుకుంది ఉద్యోగాల కోసం అనేక ఉద్యమాలు, విద్యార్థుల ఆత్మబలిదానాల ఫలితం తెలంగాణ అని అన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఉద్యోగాలపై దృష్టి పెట్టి 30 వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని తెలిపారు. విద్యా వ్యవస్థ బలోపేతం, పేద విద్యార్థులకు మంచి విద్యానందించాలని డీఎస్సి ప్రకటించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి

మిగతా 2 లో




## తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

### నైరుతి రుతుపవనాల విస్తరణకు తోడు ద్రోణి ప్రభావం

### రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు వర్షాలు

### భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడి

.. వివరాలు 2లో



## నిరుద్యోగుల జీవితాలతో ప్రతిపక్షాలు ఆటలాడొద్దు

### తొమ్మిదిన్నరేండ్లుగా నిరుద్యోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు

### పరీక్షలు వాయిదా వేస్తే నష్టపోయేది అభ్యర్థులే

### ప్రెస్ నోట్ రిలీజ్ చేసిన మంత్రి సీతక్క

వివరాలు 2 లో

## హన్మకొండ జిల్లాలో విద్యా "హక్కు" చట్టం..?

### చట్టానికి విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలు ఎన్నో




### ప్రయివేట్ స్కూళ్ల సమాచారం కోరితే ఇవ్వరెందుకు

### చట్టం అమలులో మండల కార్యాలయ అధికారుల నిర్లక్ష్యం

### నిబంధనల మేరకు నష్టపోతున్న అర్హులైన పిల్లలు..?

### కలెక్టర్‌కు పిర్యాదుపై డీఈఓ చర్యలే సమాదానాలు..?

"భారతదేశంలో పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం (RTE) మరియు తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో దాని అమలును పరిశీలిద్దాం. భారతదేశంలో RTE చట్టం పిల్లల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం, 2009 (సాధారణంగా RTE చట్టం అని పిలుస్తారు) అనేది ఆరు మరియు పద్నాలుగు సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన చట్టం. 4 ఆగస్టు 2009న అమలులోకి వచ్చిన ఈ చట్టం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21A ప్రకారం భారతదేశంలోని ప్రతి చిన్నారికి విద్యను ప్రాథమిక హక్కుగా చేసింది. ప్రైవేట్ పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాలు, అనాథలు, వికలాంగులు, లింగమార్పిడి విద్యార్థులు మరియు హెచ్ఐవి/ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారితో సహా వెనుకబడిన పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించాలని చట్టం ఆదేశించింది. ఈ చట్టంలో ముఖ్యంగా వెనుకబడిన, అనాథలు, లింగమార్పిడి విద్యార్థులు మరియు హెచ్ఐవి ఉన్నవారు వంటి బలహీన సామాజిక వర్గాల విద్యార్థులు ప్రాధాన్యత పొందుటకు అవకాశం కల్పించింది. అంతే కాక షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబల్, మైనారిటీ, ఓబీసి అంటూ తప్పనిసరి రిజర్వేషన్ లు ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది. మరియు పాఠశాలల్లో చదువుకునే పిల్లలకు ప్రాథమిక తప్పనిసరి సౌకర్యాలు, పాఠశాల యొక్క వివిధ రకాల ఫీ, ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ అనుమతులకు సంబంధించిన, పిల్లలకు నాణ్యమైన చదువు అందించుటకు, మానసిక ఉల్లాసం పెంపొందించుటకు ఇలా చెప్పుకుంటూ పోతే చట్టంలో లైను లైనుకు పిల్లల విద్యా భవిష్యత్ చాలా శ్రద్ధగా లిఖించబడింది."

హన్మకొండ, జులై 14 (తీన్మార్ న్యూస్): బడి పిల్లల భవిష్యత్ కు పునాదులు వేయు ఈ విద్యా హక్కు చట్టం, ఆర్థికంగా.. సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు "విద్య" హక్కుగా అందరి పిల్లలకు చేరువైంది. ఐతే.. ఇటీవల హన్మకొండ జిల్లాలో కొన్ని పరిస్థితులు పరిశీలిస్తే మాత్రం విద్యా హక్కు చట్టం ఉందా.. లేదా..? ఉంటే విద్యా శాఖ, సంబంధిత

మిగతా 2 లో




## గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ

### అస్తవ్యస్తంగా మారిన గ్రామ పంచాయతీల పాలన

### తొమ్మిది నెలలుగా ఆగిన 15వ ఆర్థిక సంఘం నిధులు

### శానిటేషన్ పనులకు తిప్పలు పడుతున్న ఆఫీసర్లు

తెలంగాణ బ్యూరో, జులై 14 (తీన్మార్ న్యూస్): పల్లెల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో కలెక్టర్లు అన్ని గ్రామాలు, పట్టణాల్లో కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. కానీ ఖర్చు పెట్టేందుకు పంచాయతీల్లో నయాపైసా కూడా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎన్నికల ముందే నిధులను ఊడ్చేసిన బీఆర్ఎస్ గ్రామ పంచాయతీలకు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన నిధులు

మిగతా 2 లో



## శతాబ్ది ఎక్స్‌ప్రెస్ స్థానంలో వందేభారత్‌కు నిర్ణయం

### సికింద్రాబాద్ నుంచి పూణె వరకు మరో వందేభారత్

### రైల్వే అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం

తెలంగాణ బ్యూరో, జులై 14 (తీన్మార్ న్యూస్): మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా భారతీయ రైల్వే నూతన రైళ్లను ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగానే సెమీ హైస్పీడ్ రైళ్లయిన వందేభారత్ ను పట్టాలెక్కించింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల మధ్య ఉన్న దూరాన్ని తక్కువ సమయంలో చేరుకునేలా వీటిని

మిగతా 2 లో




## ఇక నుంచి ప్రైవేట్ పార్టీలపై అబ్కారీ శాఖ నజర్

### పార్టీలలో రాష్ట్ర మద్యం మాత్రమే వాడాలి

### ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు

తెలంగాణ బ్యూరో, జులై 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఏ ఫంక్షన్‌కైనా దావత్ జరగాల్సిందే. తెలంగాణలో పండగ అయినా, ఫంక్షన్ల అయినా, దావత్ లు ఇలా సందర్భం ఏదైనా సరే ముక్క లేనిది దావత్ ఉండదంటే ఆశ్చర్యపోవాల్సిందే. ముక్కతో మందు ఉంటే ఆ సందడే వేరబ్బా.. ముక్క.. చుక్క.. పార్టీ లేకుండా తెలంగాణలో పార్టీనే ఉండదు. దీంతో రాష్ట్రంలో మద్యం విక్రయాలు ఏ స్థాయిలో

మిగతా 2 లో

## కన్నుల పండుగగా ఆషాడ మాసబోనాలు



### గల్లీగల్లీల్లో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ

### ఈనెల 7న గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం

### ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు



హైదరాబాద్, జులై 14 (తీన్మార్ న్యూస్): భాగ్యనగరంలో ఆషాడ మాసబోనాలు మహా నగరంలో ఆదివారం కన్నుల పండువగా సాగుతున్నాయి. సిటీలో గల్లీగల్లీలు ఆధ్యాత్మిక శోభను సంతరించు కున్నాయి. ఈనెల 7వ తేదీన గోల్కొండ జగ దాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి.

మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా గత 4ఏండ్లలో 8 కోట్ల ఉద్యోగాలు

**మొదటి పేజీ తరువాయి**

ఆర్బీఐ ఇటీవల సమగ్ర నివేదికను విడుదల చేసింది. ఆ రిపోర్ట్ ప్రకారం గత మూడు నాలుగేండ్లలోనే 8 కోట్ల కొత్త జాబ్స్ క్రియేట్ అయ్యాయి. కరోనా మహమ్మారి వ్యాప్తితో విపత్తు వచ్చినప్పటికీ కోట్లాది ఉద్యోగాలు పెరిగాయి అని మోదీ అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్లు పెట్టుబడులకు, మౌలిక వసతుల అభివృద్ధికి, దేశ వృద్ధికి శత్రువులని ప్రతిపక్షాలపై ఆయన ఫైర్ అయ్యారు. దేశంలో ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్, ఎంప్లాయ్‌మెంట్ అత్యంత అవసరమని, తమ ప్రభుత్వం ఈ దిశగానే పనిచేస్తోందన్నారు. ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి రావడాన్ని చిన్న, పెద్ద ఇన్వెస్టర్లు ఎంతో ఉత్సాహంగా స్వాగతించారని, ఎన్డీయే సర్కారు ఒక్కటే స్థిరమైన పాలనను అందజేయగలదని దేశ ప్రజలకు కూడా అర్థమైందన్నారు. ముంబైలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులతో సిటీకి, దాని చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలకు మధ్య కనెక్టివిటీ బాగా పెరుగుతుంద పేర్కొన్నారు.

**గ్లోబల్ ఫిన్ టెక్ క్యాపిటల్ గా ముంబై**

వికసిత్ భారత్‌లో మహారాష్ట్ర పాత్ర కీలకమని, ప్రధానంగా ముంబైని గ్లోబల్ ఫిన్ టెక్ క్యాపిటల్ గా మార్చాలన్నదే తమ లక్ష్యమని మోదీ చెప్పారు. ముంబైలో మెట్రో విస్తరణ వేగంగా సాగుతోంది. పదేండ్ల కింద 8 కిలోమీటర్లు మాత్రమే ఉన్న మెట్రో రైల్ నెట్‌వర్క్ ఇప్పుడు 80 కిలోమీటర్లకు పెరిగింది. మరో 200 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయి. మహారాష్ట్రలో నేషనల్ హైవేల పొడవు మూడింతలు అయింది. ఠాణె, బొరివలీ ప్రాంతాలను కలిపే ట్విన్ టన్నెల్స్ వల్ల రెండు ఏరియాల మధ్య కొన్ని నిమిషాల్లోనే ప్రయాణించే అవకాశం ఏర్పడింది అని మోదీ చెప్పారు. ముంబై, నవీ ముంబైలను కలిపే అటల్ సేతుతో రోజూ 20 వేల వెహికల్స్ ప్రయాణిస్తున్నాయని, రెండు ప్రాంతాల మధ్య దూరం తగ్గడంతో రోజూ రూ. 25 లక్షల ఫ్యూయెల్ ఆదా అవుతున్నట్టు నిపుణులు అంచనా వేశారన్నారు. అలాగే పాల్ఘర్ జిల్లా దహనులో రూ. 76 వేల కోట్లతో పోర్టు నిర్మాణానికి ఆమోదం తెలిపామని, ఈ పోర్టుతో 10 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

## డీఎస్సీపై డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటన

**మొదటి పేజీ తరువాయి**

వదిలేసింది. పదేళ్లు డీఎస్సీని గత ప్రభుత్వం నిర్వహించలేదని ఆరోపించారు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ విడుదల చేసి ఓట్ల కోసం తాపాత్రయ పడ్డారని తెలిపారు. 5 వేలకు నోటిఫికేషన్ ఇచ్చి నిర్వహించలేదని తమ ప్రభుత్వం రాగానే 11 వేలకు పైగా పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చామని చెప్పారు. 16వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు గుర్తించాం 19,718 టీచర్ల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇప్పటికే హాల్ టికెట్లు 2 లక్షల 500కు పైగా డౌన్ లోడ్ చేసుకున్నారని మొత్తం 2లక్షల 79వేలమంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. కొంతమంది పోస్ట్ ఫోన్ చేయమని ధర్నాలు చేస్తున్నారని తమ ప్రభుత్వం రాగానే గ్రూప్ 1పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహించి రిజల్ట్ ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువకులు నష్టపోయిన విషయాన్ని గుర్తించామని చెప్పారు. గ్రూప్ 2 కూడా గత ప్రభుత్వం మూడు సార్లు పోస్ట్ ఫోన్ చేశారన్నారు. తమ ప్రభుత్వం మళ్ళీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. గ్రూప్ 3 కూడా నిర్వహించలేకపోతే మళ్ళీ తాము షెడ్యూల్ చేశామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

హైదరాబాద్, జులై 14 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఆదివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. బుధవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. నైరుతి రుతుపవనాల విస్తరణకు తోడు ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఐఎండీ ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయబడింది. ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్గొండ, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ ప్రకటించారు. సోమవారం జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ఉంటుంది. అలాగే ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. మెరుపులతో కూడిన ఉరుములు, ఈదురు గాలులు ఇతర చోట్ల సంభవించే అవకాశం ఉంది. మంగళ, బుధవారాల్లోనూ ఈ జిల్లాలతోపాటు మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం నుంచి చిరుజల్లులు కురుస్తున్నాయి.

## నిరుద్యోగుల జీవితాలతో ప్రతిపక్షాలు ఆటలాడొద్దు

హైదరాబాద్, జులై 14 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగుల జీవితాలతో ప్రతిపక్షాలు ఆటలాడొద్దని సూచించారు మంత్రి సీతక్క. ఈ మేరకు ఆమె ఆదివారం ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. తొమ్మిదిన్నరేండ్లుగా నోటిఫికేషన్లు లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారన్నారు. ఇప్పుడు పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమీ లేదని అభ్యర్థులే నష్టపోతారన్నారు. పదేండ్లుగా లక్షలు ఖర్చుచేసి కోచింగ్ తీసుకున్నవారు ఆగం అవుతారని సూచించారు. పెంచిన ఏజ్ లిమిట్ కూడా పోతుందన్నారు. ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు ఇబ్బందులున్నాయన్నారు. ఏళ్ల తరబడి భర్తీలు లేక పలుశాఖల్లో సేవలు ఇబ్బందిగా మారాయన్నారు. అందుకే యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టామని చెప్పారు. యువత ఆకాంక్షల మేరకే షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు సీతక్క. వాయిదా వేయాలని కొందరు కోరుతున్నా అందరి ప్రయోజనం కోసం నిర్వహించకతప్పదని చెప్పారు. ఉద్యోగాల భర్తీ ఇక్కడితో ఆగిపోలేదని నిరుద్యోగులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు సీతక్క. అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పారు. ఇక ఏటేటా నోటిఫికేషన్లు వస్తాయన్నారు. రాజకీయ నిరుద్యోగులు యువతను రెచ్చగొట్టడం మానుకోవాలని సూచించారు. తొమ్మిదిన్నరేండ్లుగా నోటిఫికేషన్లు ఇవ్వక నిరుద్యోగులకు ఉరిపోసింది మీరే అంటూ ఆరోపించారు. పదేండ్లుగా గ్రూప్-1, ఏడేండ్లుగా డీఎస్సీ ఎందుకివ్వలేదన్నారు సీతక్క. ఉద్యోగాలని నమ్మించి వాయిదాలు, పేపర్ లీకులతో నిండా ముంచారని మండిపడ్డారు.

## ఇక నుంచి ప్రైవేట్ పార్టీలపై అబ్కారీ శాఖ నజర్

**మొదటి పేజీ తరువాయి**

జరుగుతున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అయితే ఇక నుంచి రాష్ట్రంలో జరిగే ప్రైవేట్ పార్టీలపై అబ్కారీ శాఖ దృష్టి సారిస్తుంది. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం వినియోగంపై ఇప్పటికే అబ్కారీ శాఖ కొరడా ఝులిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫంక్షన్లు, పార్టీలపై కూడా అబ్కారీ శాఖ ఓ కన్నేసి ఉంచనుంది. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనుంది. వాస్తవానికి ఏ కార్యక్రమంలోనైనా మద్యం సేవించాలంటే ఎక్సైజ్ శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి. పార్టీలలో రాష్ట్ర మద్యం మాత్రమే వాడాలి. కానీ ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్న కొందరు ఇతర రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు మద్యాన్ని తెస్తున్నారు. మద్యం రేటు తక్కువగా ఉన్న గోవా, యానాం వంటి కేంద్రపాలిత ప్రాంతాల నుంచి రహస్యంగా మద్యం తీసుకొచ్చి పార్టీల్లో ఎక్కువ రేటుతో వినియోగిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతుంది. దీని వల్ల ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టేందుకు బృందాలు సిద్ధమయ్యాయి. నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం సేవించడం, దావత్‌లు, కార్యక్రమాలకు అనుమతి తీసుకోకపోవడంపై ఈ ఏడాది 302 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో 165 మందిని నిందితులుగా గుర్తించి 35 వాహనాలను సీజ్ చేశారు. రూ.61.13 లక్షల విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పార్టీలు, దావత్‌లపై కఠిన నిఘా ఉంటుందని ఎక్సైజ్ శాఖ హెచ్చరిస్తోంది.

## ఎట్టకేలకు తెరుచుకున్న రత్న భాండాగారం ఆలయ తలుపులు

**తలుపులను తెరువగానే సొమ్మసిల్లి పడిపోయిన ఎస్పీ**



పూరీ, జులై 14 (తీన్మార్ న్యూస్): పూరీ జగన్నాథుడి ఆలయంలోని రత్న భాండాగారం తలుపులు ఎట్టకేలకు ఆదివారం మధ్యాహ్నం తెరుచుకున్నాయి. అయితే తలుపులను తెరువగానే పూరి జిల్లా ఎస్పీ పినాక్ మిశ్రా గదిలో సొమ్మసిల్లి పడిపోయారు. దాంతో ఆయనను ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌కు తరలించారు. అక్కడ డాక్టర్ సీబీకే మహంతి ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఎస్పీ ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, దాదాపు 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆదివారం రత్న భాండాగారం తలుపులను తెరిచారు. మొత్తం 11 మంది సిబ్బంది రంగంలోకి దిగి ఈ తలుపులు తెరిచే ప్రక్రియ చేపట్టారు. తలుపులు తెరిచే సందర్భంగా ఆలయంలో జగన్నాథుడి సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేశారు. ఈసారి రత్న భాండాగారంలోని చెక్క పెట్టెల్లో భద్రపర్చిన ఆభరణాల లెక్కింపు ప్రక్రియనంతా డిజిటలైజ్ చేయనున్నారు. నిధిని మరో చోటకు తరలించేందుకు కొత్తగా ఆరు భారీ చెక్క పెట్టెలను ఏర్పాటు చేశారు. తలుపులు తెరిచేందుకు ఒడిశా హైకోర్టు మాజీ జడ్జి బిశ్వనాథ్ రథ్, శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పాధీతోపాటు ఏఎస్ఐ సూపరింటెండెంట్ లోపలికి వెళ్లారు. వీళ్లతోపాటు నలుగురు ఆలయ సహాయకులు కూడా వెళ్లినట్టు అధికారులు వెల్లడించారు. ఈ భాండాగారం తలుపులు తెరిచే ముందు 'ఆజ్ఞ' పేరుతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ డాక్యుమెంటేషన్ తర్వాత లోపలి నిధిని వేరేచోటుకు తరలించనున్నారు.

# అర్హులకే సంక్షేమ పథకాలు అందించాలి

**మొదటి పేజీ తరువాయి**

రూ.1,768 కోట్లు అనర్హులకు చేరాయి. నిరుపేదలకు, దిక్కుమొక్కులేని అభాగ్యులకు, వృద్ధులకు అందించాల్సిన ఆసరా పింఛన్లను వేలకు వేలు పెన్షన్లు తీసుకుంటున్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబీకులకు, ధనవంతులకు, చనిపోయినవాళ్లకు గుడ్డిగా ఇస్తున్నట్టు ఇటీవలి సెర్ప్ తనిఖీల్లో బయటపడింది. గత సర్కారు నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలోనూ రెండు వేల మందికి పైగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలే తిష్టవేసినట్టు తేలింది. గొర్రెల స్కీమ్ లోనూ దాదాపు రూ.5 వేల కోట్లు దుర్వినియోగమయ్యాయని వెల్లడైంది. ఈ స్కీమ్ ద్వారా రాష్ట్రంలో గొర్రెల సంపద పెరగలేదని, రీ సైక్లింగ్ దందాతో కొంత మంది ఆఫీసర్లు, దళారులే లాభపడ్డారని ఎంక్వైరీలో తేలింది. కల్యాణలక్ష్మి, ఆఖరుకు సీఎంఆర్ఎఫ్‌లోనూ అడ్డగోలు అక్రమాలున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వ్యవసాయేతర భూములకు పొందిన రైతుబంధును, అర్హత లేకుండా తీసుకున్న పింఛన్లను రికవరీ చేసేందుకు ఆఫీసర్లు నోటీసులు జారీ చేస్తున్నారు.

**రైతుబంధులో భారీగా నిధుల దుర్వినియోగం**

రైతుబంధు పథకంలో భారీగా నిధుల దుర్వినియోగం జరిగింది. కష్టనష్టాలకోర్చి పంటలు పండించే కౌలు రైతులకు గత ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేయలేదు. అదే సమయంలో సాగులో లేని రాళ్లు రప్పలు, గుట్టలకు, వెంచర్లకు, ఇండ్లకు, హైవేలకు, రోడ్లకు ఇతరత్రా వాటికి ఏకంగా రూ.25,672 కోట్లు చెల్లించినట్టు రేవంత్ సర్కారు చేసిన ఎంక్వైరీలో బయటపడింది. అంటే ఏడాదికి యావరేజ్‌గా రూ.4 వేల కోట్లు దుబారా అయ్యాయి. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు సైతం పెట్టుబడి సాయం కింద రైతుబంధు ఇవ్వడంతో పేద రైతులను ఆదుకోవాలనే ఉద్దేశం నెరవేరలేదు. ఫలితంగా రాష్ట్రంలో ఆత్మహత్యలు ఆగలేదు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు వ్యవసాయ, వ్యవసాయేతర భూముల లెక్కలు తీస్తున్నది. కల్యాణ లక్ష్మి కింద కూడా అనర్హులు లబ్ధి పొందినట్టు విజిలెన్స్ఎంక్వైరీలో తేలింది.





**డబుల్ బెడ్రూం ఇండ్లు.. గొర్రెల స్కీమ్‌లోనూ...**

గొర్రెల స్కీమ్‌లో అక్రమాలు జరిగినట్టు ఇప్పటికే కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ఈ స్కీమ్‌లో అక్రమాలకు సంబంధించి ఇప్పటికే ఏసీబీ కేసు నమోదు చేసింది. మనీ ల్యాండరింగ్ కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఈ వ్యవహారంలో ఎంటరైంది. గొర్రెల స్కీంలోనూ నిబంధనలు సరిగ్గా లేకపోవడం, సరైన మానిటరింగ్ చేయకపోవడంతో ఈ స్కీం ప్రాజెక్ట్ కాస్ట్ రూ.5 వేల కోట్లు గంగలో కలిసిన ట్లయ్యాయి. గొర్రెల రీసైక్లింగ్‌దందాతో గొల్ల, కుర్మలు లాభపడకపోగా, కొందరు ఆఫీసర్లు, దళారులు కోట్లకు పడగెత్తారు. ఇక డబుల్ బెడ్రూం ఇండ్లనూ బీఆర్ఎస్ లీడర్లు, కార్యకర్తలు, అనర్హుల కు అందించారనే ఆరోపణలున్నాయి. తాజాగా, ఆ వివరాలను కూడా సర్కారు సేకరిస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలో సొంత ఇండ్లు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ కార్యకర్తలకు పంచినట్టు ప్రాథమికంగా తేలడంతో లోతుగా ఎంక్వైరీ చేస్తున్నారు. బీఆర్ఎస్ సర్కారు నిర్వాకంతో ఇండ్లు లేని నిరుపేదలకు ఈ స్కీం కింద లబ్ధి జరగలేదు.

**నాడు కాగ్ ఏం చెప్పిందంటే**

గడిచిన రెండేండ్లు కాగ్‌రిపోర్ట్ ను గత ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓటాన్ అకౌంట్‌బడ్జెట్‌సమావేశాల్లో కాగ్ రిపోర్టులను సమర్పించింది. దీంతో గత ప్రభుత్వ స్కీమ్‌ల్లో జరిగిన అక్రమాలు బయటకు వచ్చాయి. కొంతమంది అనర్హులు ఆసరా పింఛన్లు పొందుతున్నారని ఆఫీసర్లు గుర్తించినప్పటికీ, జాబితా నుంచి వాళ్ల పేర్లు తొలగించకపోవడాన్ని కాగ్ తప్పుపట్టింది. గత బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం వల్ల 2.02 లక్షల మంది అనర్హులకు రూ.1,175 కోట్ల మేర అక్రమ చెల్లింపులు జరిగాయని చెప్పింది. ఇక దివ్యాంగుల కేటగిరీలో రూ.71.90 కోట్లు, బీడీ కార్మికుల కేటగిరీలో రూ.446.96 కోట్లు, ఒంటరి మహిళల కేటగిరీలో రూ.1.70 కోట్లు, ఒకే కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వడం ద్వారా రూ.14.83 కోట్ల మేర కలిపి మొత్తంగా రూ.535.39 కోట్ల అక్రమ చెల్లింపులు జరిగాయని వివరించింది. మరోవైపు 2018 నుంచి 2021 వరకు సగటున నెలకు 2.30 లక్షల మందికి పింఛన్ చెల్లించలేదని తెలిపింది. అర్హత లేకపోయినా 16 శాతం కుటుంబాలకు పింఛన్ చెల్లించినట్టు స్పష్టంచేసింది.

## హన్మకొండ జిల్లాలో విద్యా "హక్కు" చట్టం ఎక్కడ..?

**మొదటి పేజీ తరువాయి**





జిల్లా, మండల అధికారులు ఈ చట్టం అమలుకు పాటుపడుతున్నారా.. చట్టంలో సూచించిన విధంగా ఆర్థికంగా, చట్టంలో తెలిపిన అనారోగ్య పిల్లలకు సంబంధించి వివిధ నిబంధనలను అమలు పరుస్తున్నారా అనేది పూర్తి స్థాయి సందేహంగానే ఉంది. పిల్లలకు ఈ చట్టం ప్రకారం విద్య ఎంత ముఖ్యమో.. మానసిక ఉల్లాసం కూడా అంతే ముఖ్యం అనేది చట్టం ద్వారా గ్రహించవచ్చు. కానీ హన్మకొండ జిల్లా విద్యా కార్యాలయ పరిధిలోని చాలా ప్రైవేట్ స్కూల్స్ కి అస్సలు ప్లే గ్రౌండ్ లు ఉండవు, కొన్నిటికి ఉన్నా ఆడించరు. ఇంక ప్రైవేట్ పాఠశాలల ఫీజుల విషయానికి వస్తే మాత్రం దాని గురించి మాట్లాడే సాహసం కూడా చేయడం లేదు హన్మకొండలోని కొందరు మండల విద్యా అధికారులు. ఓ సందర్భంలో తీన్మార్ దినపత్రిక ప్రతినిధి హన్మకొండ మండల విద్యా అధికారికి ఫోన్ ద్వారా సంప్రదిస్తూ.. వారి మండల పరిధిలో రెండవ తరగతి, మూడవ తరగతులకే 50వేలకు పైగా ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు వసూల్ చేస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి ఇది నిజామా.. అని అడగగా ఫీజుల విషయం మా బాధ్యతే కాదు.. మేము చట్టం చేస్తామా..? ఫీజుల గురించి నన్ను అడగవద్దు అంటూ కోపోద్రేకులు అయ్యారు. ఐతే.. ఇక్కడే విద్యా హక్కు చట్టంలో ఆర్థికంగా.. సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలకు మినహాయింపు సంబంధిత, ప్రాంతాన్ని బట్టి ఫీజుకు సంబంధిత కొన్ని నిబంధనలు ఉన్నాయి. కాగా మరి ఈ నిబంధనలు ఫీజులకు సంబంధం లేదా..? మరి ఈ నిబంధనలను, నిబంధనలను అమలు పర్చాల్సిన బాధ్యత ఎవరిది.. అనే ప్రశ్న ప్రతీ ఒక్కరికి వచ్చేదే. ఈ ప్రశ్న నేపథ్యంలోనే ఇదే జిల్లాలో అస్సలు ప్రైవేట్ పాఠశాలల్లో ఏం జరుగుతుందనే ప్రయత్నం తీన్మార్ దినపత్రిక చేస్తున్న సందర్భంలో హన్మకొండ, ధర్మసాగర్ మండల పరిధిలో గల ప్రైవేట్ పాఠశాలల విద్యా హక్కు చట్ట పరిధిలోని, రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ అధికారుల పరిధి, నిర్వహణ చేయు, నియంత్రణ చేయు, అధికారం చేయు సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా కోరగా సరైన స్పందన లేదు.. అసలు సమాచారం రావడంలేదు. ధర్మసాగర్ లోనైతే 10నెలలు గడిచింది. 5 అంశాలతో సమాచారం అడిగితే 2సార్లు ఒక్కొక్క పేజీ ఇచ్చి యాజమాన్యం ఇంతే ఇచ్చింది.. నేనం చేయలేను అనే సమాధానం వచ్చింది ఐతే ఈ రెండు సందర్భాలు కూడా ఆ పీఐఓ బాధ్యతగా గడువులోపు ఇచ్చిందేమి కాదు. ఆ రెండు సార్లు గడువు దాటాక డిఈఓ కి అప్పీల్, పిర్యాదు చేస్తే, అనంతరం హన్మకొండ జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తే ఆ మాత్రం సమాచారం అసంతృప్తి, పక్కదోవ పట్టించేదిగా రావడం జరిగింది. ఇక హన్మకొండ మండల విద్యా కార్యాలయంలో ఓ సమాచార దరఖాస్తు ఇచ్చి 30 రోజుల గడువు ముగుస్తున్నా సమాచారం రాకపోయే సరికి కార్యాలయానికి వెళ్లి అడగ్గా వాస్తవమే గడువు ముగిసింది, పంపిస్తాం అంటూ సమాదానాలు వస్తున్నాయి.. సమాచారం మాత్రం రావడం లేదు. ఇలాంటి కారణాలే పై ప్రశ్నలకు, చట్టం పట్ల, బాధ్యతల పట్ల ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాగా ధర్మసాగర్ మండల విద్యా కార్యాలయంలో సమాచారం కోసం దరఖాస్తు చేసి 10 నెలలు గడుస్తున్నా కోరిన అంశాలు రాకపోగా.. చట్టం పట్ల భాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన తీరును, పౌరులను పక్కదారి పట్టించడం లాంటి వైఖరి పై జులై 10న హన్మకొండ జిల్లా కలెక్టర్ కు వివిధ విద్యా హక్కు, పాఠశాలల అఫిలియేషన్ నిబంధనలు, చట్టాల నిబంధనలతో కూడిన ఆధారాలను, కంప్లైంట్స్, దరఖాస్తు నకలు, ఎండర్స్ మెంట్స్ లాంటి అన్ని నకలు కాపీలు ఆధారంగా జత చేస్తూ తప్పనిసరి చర్యలకు, సమాచారం కు పిర్యాదు చేయడం జరిగింది. కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. కాగా జిల్లా విద్యా అధికారి చర్యలు ఏ విధంగా ఉన్నానున్నాయో వేచి చూడాలి. ఈ చర్యల ద్వారా జిల్లాలో చట్టాల అమలు ఏ మేరకు ఉన్నదనేది.. అధికారుల బాధ్యతలు, నిర్లక్ష్యం లాంటి విషయాలు బహిర్గతం అవుతుంది.

## కన్నుల పండుగగా ఆషాడ మాసబోనాలు

**మొదటి పేజీ తరువాయి**

గోల్కొండ జగదాం బికా అమ్మవారికి బోనం సమర్పించడానికి మహిళలు పెద్ద యెత్తున తరలి వస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్త కుండా గోల్కొండ కోట కింద పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గోల్కొండలోని జగదాంబికా అమ్మవారి ఆలయం వద్ద బోనాల సందడి నెలకొంది. మహిళలు పెద్దఎత్తున బోనాలతో అక్కడికి చేరుకున్నారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. డప్పు చప్పుళ్లు, తీన్మార్ దరువులతో ఆ ప్రాంతమంతా మార్మోగుతోంది. పోతరాజుల వీరంగాలు, శివసత్తుల ఆటలతో జాతర శోభ సంతరించుకుంది. దశాబ్ది బోనాల వేడుకల పేరుతో ఈ సారి ప్రభుత్వం బోనాలను మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. రూ.20 కోట్ల నిధులను కేటాయించింది. ఈ సందర్భంగా అమ్మవారికి దప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలు ప్రదర్శించారు. హైదరాబాద్, సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేలా, బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. గోల్కొండలో ఈ నెల 7న మొదలైన బోనాలు నెల రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. ఆగస్టు 4 వరకు గోల్కొండలో బోనాల ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఈ నెల 21, 22 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి.. 28, 29 తేదీల్లో లాల్ దర్వాజా బోనాలు జరగనున్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు దేశ, విదేశాల సందర్శకులు తరలివస్తారు. ప్రతి ఆదివారం, గురువారం జగదాంబిక అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. గోల్కొండ బోనాల కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. బోనాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం కోసం 600 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామని, సీసీ కెమెరాల నిఘాలో బోనాలను పర్యవేక్షిస్తామని చెప్పారు. గోల్కొండ కోటకు వచ్చే వారికి మూడు ప్రాంతాల్లో పార్కింగ్ ఉంటుందని, సెవన్ టూంబ్స్ వద్ద ఓ పార్కింగ్, లంగర్‌హౌస్ హుడా పార్కు వద్ద పార్కింగ్, రాందేవ్‌గూడ దాటిన తర్వాత ఓ పార్కింగ్ ప్రదేశాన్ని కేటాయిస్తున్నామని వివరించారు. ప్రజలందరూ పోలీసులకు సహాయ సహకారాలు అందించి ప్రశాంత వాతావరణంలో బోనాలను జరుపుకోవాలని కోరారు.

## గ్రామ పంచాయతీల ఖాతాలు ఖాళీ

**మొదటి పేజీ తరువాయి**

ఏడాదిగా, 15వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు తొమ్మిది నెలల కింద ఆగిపోయాయి. ప్రతి మూడు నెలలకు ఓసారి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులను గత బీఆర్ఎస్ సర్కార్ ఆపేసింది. కేంద్రం నుంచి డైరెక్ట్‌గా పంచాయతీల ఖాతాల్లో జమ కావాల్సిన నిధులను బీఆర్ఎస్ సర్కార్ పల్లె ప్రగతి పేరుతో విడుదల చేసింది. కానీ కేంద్రం నుంచి వచ్చిన నిధులతో పాటు, ఎస్ఎఫ్‌సీ నిధులను సైతం బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఊడ్చేసింది. దీంతో ఇప్పుడు పైసలు లేక గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన అడుగు కూడా ముందుకు కదలడం లేదు.

**బ్లీచింగ్ పౌడర్‌కు కూడా పైసల్లేవ్**

రాష్ట్ర వ్యాప్తంగా 12,769 పంచాయతీలు ఉండగా మెయింటెనెన్స్ కోసం మేజర్ గ్రామాలకు నెలకు రూ. 2.50 లక్షలు, మైనర్ పంచాయతీలకు రూ. 1.50 లక్షల చొప్పున ఖర్చు అవుతుంది. ప్రస్తుతం పంచాయతీల ఖాతాల్లో చిల్లి గవ్వ కూడా లేకపోవడంతో బ్లీచింగ్ పౌడర్ కొనేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడేందుకు దోమల నివారణ, మురుగు కాల్వల క్లీనింగ్, మంచినీళ్ల ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాల్సి ఉంటుంది. అలాగే గ్రామాల్లో వీధి లైట్లు కాలిపోతే వాటి స్థానంలో ఎల్ఈడీ బల్బులు బిగించాలి. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ ఖర్చు కనీసం రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు అవుతోంది. కానీ పైసలు లేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టకపోవడంతో గ్రామాల్లో మురుగునీరు, చెత్తచెదారం కుప్పలుకుప్పలుగా పేరుకుపోయింది. పంచాయతీల నుంచి రావాల్సిన ఇంటి పన్నులు కూడా వసూలు కావడం లేదు. గ్రామాల్లో చెత్త తొలగించేందుకు గత సర్కార్ ట్రాక్టర్లను కొనుగోలు చేసింది. డీజిల్ కొనేందుకు కూడా డబ్బులు లేవంటూ ట్రాక్టర్లను పక్కన పెట్టేశారు. ఎస్ఎఫ్‌సీ నిధులు వస్తాయన్న ఆలోచనతో కొందరు సర్పంచ్‌లు ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ఇప్పుడు ఆ నిధులు రాకపోవడంతో కిస్తీలు కట్టడం ఇబ్బందిగా మారింది.





**పారిశుద్ధ్య కార్మికుల సహాయ నిరాకరణ**

గ్రామ పంచాయతీల్లో జనాభా ప్రాతిపదికన గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్లను నియమించింది. ప్రతి గ్రామంలో ముగ్గురి నుంచి తొమ్మిది మంది వరకు పనిచేస్తున్నారు. వీరికి ప్రతి నెల గ్రామ పంచాయతీ నిధుల నుంచే రూ.9,500 జీతం చెల్లించాల్సి ఉంది. కానీ గత బీఆర్ఎస్ సర్కార్ వీళ్ల జీతాలు ఆపేసింది. అలాగే సర్పంచ్‌ల పదవీకాలం ముగిసే నాటికే గ్రామాల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి కోసమే మాజీ సర్పంచ్‌లు ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారు. కానీ పంచాయతీల్లో నిధులు లేక పాలన గాడితప్పడంతో ఇటు ప్రజా ప్రతినిధులు, అటు ప్రత్యేక అధికారులు గ్రామాల్లోకి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

**జనాలు రోగాల బారిన పడుతున్నారు.**

గ్రామాల్లో మురుగునీరు, అంతర్గత రహదారులు, తాగునీటి వసతి, వీధిలైట్ల వంటి సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీలను క్లీన్ చేయకపోవడంతో దుర్వాసన వెదల్లుతోంది. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగాయి. దీంతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉంది

## ఔటర్ తెచ్చింది మేము, ఐటీ తెచ్చింది మేము

**మొదటి పేజీ తరువాయి**

ఉన్నాడు. కనపడకుండా పోయాడని సీఎం విరుచుకుపడ్డారు. రోజూ ఎవరున్నారు.. ఎవరూ లేరు అని లెక్క పెట్టే పనిలో ఉన్నాడని బీఆర్ఎస్ నేతలపై విమర్శలు చేశారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడితేనే అభివృద్ధి జరుగుతుందని ప్రకాష్ గౌడ్ లాంటి వాళ్లు కాంగ్రెస్‌లో చేరారని సీఎం పేర్కొన్నారు. రేవంత్ బలపడితే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని అందరూ తమ వైపు వస్తున్నారన్నారు. పార్టీలోకి వచ్చే వాళ్లకు ఏమిస్తానా దగ్గర ఏముందని నా అంగీ లాగు అమ్మినా పైసా రాదని సీఎం తెలిపారు. ప్రకాష్ గౌడ్‌కి, ఎగ్గే మల్లేశంకి పైసలు తక్కువ ఉన్నాయా ఎగ్గె మల్లేషమే ప్రపంచ బ్యాంకుకి అప్పు ఇచ్చే స్థాయిలో ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వాన్ని పడదోస్తామని ఇద్దరు అంబోతుల్లా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మైసమ్మకి ఇచ్చిన అంబోతులాగా ఉన్నారు వాళ్ళని దుయ్యబట్టారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఈ ప్రభుత్వాన్ని పడగొడతం పడగొడతామంటున్నారు మీరు పడగొడతామంటే తాము నిలబెడతామంటూ ఎమ్మెల్యేలు తమ దగ్గరికి వస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ఒకడు మూడు నెలలు ఇంకోడు ఆరు నెలలు కూడా ఉండదంటున్నారు మూడు నెలలు ఆరు నెలలు కాదు పదేళ్లు ఈ ప్రభుత్వాన్ని నిలబెడతామంటూ ఎమ్మెల్యేలు ముందుకు వచ్చారని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఏమి చేయలేనోడు ఆరు నెలల్లో తాము ఏం చేయలేదని మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా తీసిన వాళ్ళు ఏడు లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణ ప్రజల నెత్తిన మోపారన్నారు. మాటలు మాట్లాడుతున్న మొనగాళ్లు చేసిన అప్పులకు ప్రతినెల 7000 కోట్లు చెల్లిస్తున్నామని తెలిపారు. ఏడాదికి 72,000 కోట్లు వడ్డీకే సరిపోతుంది. తెలంగాణ సంసారం అప్పుల పాలయిందన్నారు. ఒక్కొక్కటి సరిదిద్దుకుంటూ వస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**ప్రారంభమైన కాటమయ్య రక్షణ కవచం పథకం**

రంగారెడ్డి, జులై 14 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా లష్కర్ గూడలో ఆదివారం జరిగిన సభలో కాటమయ్య రక్షణ కవచం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పలువురు అధికారులు పాల్గొన్నారు. మనుసులో ఏ మాట ఉన్నా అది గౌడన్న ముందు ఈదుల్లోనే బయట పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒకటో ముంతకు కాకున్నా రెండొవ ముంతకైనా మనసులో మాట తాళ్లల్ల బయటకు వస్తుందని సభలో జనాల్ని నవ్వించారు సీఎం రేవంత్ రెడ్డి. గౌడన్నలు పౌరుషానికి, పోరాటాని ప్రతిక అని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో గౌడన్నలు కీలక పాత్ర పోషించారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి గౌడ సామాజిక వర్గం చేసిన కృషి గొప్పదని సీఎం అన్నారు. సభ అనంతరం సీఎం గీతకార్మికులతో సహపంక్తి భోజనాలు చేయనున్నారు. తాటి చెట్టు నుంచి గీతకార్మికులు జారి పడకుండా, కింద పడినా ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ మోకులను గౌడన్నలకు అందించే కాటమయ్య రక్షణకవచం పథకాలన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించారు. చెట్టు పై నుంచి జారినా కిందపడకుండా ఉండేలా ఈ మోకులు తయారు చేశారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులకు సేఫ్టీ మోకుల పంపిణీ చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో గీతకార్మికుల సమస్యలపై చర్చిస్తామని రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వ పదవుల్లో గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చామని ఆయన అన్నారు. తాటి, ఈత వనాలను పెంచాలని గీతకార్మికులు ఆయనని కోరారని తెలిపారు. తప్పుకుండా గ్రామాల్లో ఖాళీగా ఉన్న భూముల్లో, మిషన్ భగీరథ చెరువు గట్లపై, వనమహోత్సవంలో ఈత చెట్లు, తాటి చెట్లు పెంచేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాదాల నుంచి రక్షణకు కాటమయ్య రక్షణకవచం ఉపయోగపడుతుందని వివరించారు. కులవృత్తుల కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని, కుల వృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని పిలుపునిచ్చారు. బలహీన వర్గాల వారు పాలకులుగా మారాలంటే చదువే ఆయుధమని చెప్పారు. ఎకరాకి రూ.100 కోట్ల పలికే విలువైన భూములు రంగారెడ్డి జిల్లాలో ఉన్నాయని, పిల్లలకు కులవృత్తులతోపాటు చదువుపై ఆసక్తి పెంచాలన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ పూర్తి అయితే రంగారెడ్డి భూములు బంగారం అవుతాయని తెలియజేశారు. రాచకొండ ప్రాంతాన్ని అద్భుతమైన ఫిల్మ్ నగర్ ఏరియాగా డెవలప్ మెంట్ అవుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొడతం అని అన్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ రోజు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని పడగొడతాం అంటే నిలబెడతాం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని రేవంత్ రెడ్డి సెటైర్ వేశారు.

## శతాబ్ది ఎక్స్ ప్రెస్ స్థానంలో వందేభారత్ కు నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు రెండు వందేభారత్ రైళ్లు, కాచిగూడ నుంచి యశ్వంత్ పూర్ కు, సికింద్రాబాద్ నుంచి తిరుపతికి, విజయవాడ నుంచి చెన్నైకి ఐదు వందేభారత్ లు పరుగులు తీస్తున్నాయి. వీటికి ప్రయాణికుల నుంచి రోజురోజుకు ఆదరణ దక్కుతుండటంతోనే ఇటీవలే సికింద్రాబాద్ నుంచి వైజాగ్ కు రెండో వందేభారత్ నడుపుతున్నారు. తాజాగా సికింద్రాబాద్ నుంచి పూణె వరకు వందేభారత్ నడపాలని దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య శతాబ్ది ఎక్స్ ప్రెస్ పరుగులు పెడుతోంది. దీనిస్థానంలో వందేభారత్ ను ప్రవేశపెట్టాలని నిర్ణయమైంది. త్వరలోనే దీన్ని పట్టాలెక్కించబోతున్నారు. వందేభారత్ స్లీపర్ తొలి రైలును కూడా హైదరాబాద్ నుంచి ముంబయి మధ్య ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. దీనివల్ల తెలంగాణ, మహారాష్ట్ర ప్రజలకు మరో వందేభారత్ అందుబాటులోకి వచ్చినట్లవుతుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రజలకు త్వరలోనే మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి రాబోతోంది. చర్లపల్లి స్టేషన్ ఆధునీకరణ పనులు 98 శాతం పూర్తయ్యాయి. వీటికి సంబంధించిన ఫొటోలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు.